# పారిజాతం కథ

శారదా అశోకవర్ధన్

బాలాజీ కళ్యాణ మండపం పట్టుచీరల రెపరెపలతో, విరబోణుల కురులలోని విరిజాజుల ఘుమఘుమలతో, అత్తరు పరిమళాలతో, అందాల పడతుల కులుకులతో, పసుపిల్లల హడావుడి అర్భాటాలతో. కన్నెపిల్లల వయ్యారాల వొంపుసొంపులతో, కిటకిటలాడిపోతోంది. పెళ్లికొడుకుకీ, పెళ్లికూతురుకీ మధ్య కట్టిన తెర జారిపోకుండా, అటూ ఇటూ అంచులు పట్టుకుని ఇద్దరు కుర్రాళ్లు నుంచున్నారు. ధీమాగా వాళ్లూ ఏదో ముఖ్యమైన పని చేసేస్తున్నట్టు ఫోజు పెట్టి. మధ్య మధ్య తెర కొంచెం ఒదులుగా జారవిడిచేసరికి. పెళ్లికొడుకు క్రీగంట, పెళ్లికూతుర్ని తనివితీరా చూస్తున్నాడు. పెళ్లికూతురు చూసీ చూడనట్టు ముసిముసి నవ్వులు నవ్వుతోంది. అదేదో మహాపరాధమైనట్టు పురోహితుడు 'తెర పైకిలాగి గట్టిగా పట్టుకోండిబాబూ!' అంటూ ఉరుములాంటి కేక పెట్టాడు కుర్రాళ్లిద్దరూ ఉలిక్కిపడి వెంటనే తెర పైకిలాగి గట్టిగా పట్టుకున్నారు

పార్థసారధి తన కళ్లకి అడ్డంగావున్న నీటి పొరలని జేబు రుమాలుతో తుడుచుకున్నాడు దుఃఖం, సంతోషం, రెండూ కలిసి గుండె బరువుగా అనిపించింది. పదిమందీ వున్నారన్న భావనే లేకపోతే పెద్దగా ఏడ్చే వాడేమో కానీ. సభ్యత ముసుగులో కన్నీళ్లని కక్కలేక. మింగుకోవడానికి ప్రయత్నం చేశాడు. కానీ గుండెలో కాగి మరిగిపోతూ, లావాలా ఉబుకుకొస్తున్న ఆ కన్నీటి ప్రవాహాన్ని ఆపటానికి, అతనికి శక్తి చాలలేదు చేతి రుమాలు నోటికడ్డంగా పెట్టుకుని, వెక్కిళ్లి నాపుకుంటున్నాడు

"ఏరా? ఏమిటిరా ఈ ఏడుపు? ఒక్కడికి నీ ఒక్కడికే చెల్లెలున్నట్టు! ప్రపంచంలో ఏ ఆడపిల్లైనా ఇంతేగా? ఏదో ఒకరోజు కన్నవాళ్లనీ, పున్న వాళ్లనీ వదిలిపెట్టి పుట్టి పెరిగిన వాతావరణం విడిచి కట్టుకున్న వాడితో వెళ్ళిపోక తప్పదు. కన్న మమతా. పెంచిన మమతా తుంచుకుని, పంపించెయ్యాల్సిందే! అందుకే ఆడపిల్ల పెళ్లిలో. అదోరకమైన బాధ" పార్థసారధి భుజంమీద చెయ్యేస్తు అన్నాడు ప్రకాష్.

"పెళ్లయిపోతోంది కదూ!" కళ్లు తుడుచుకుంటూ అప్రయత్నంగా అన్నాడు పార్థసారధి

"ఒరేయ్ పార్థూ! నీకు పిచ్చెక్కిందా? ఏమిటా ప్రశ్న?" పార్థూ నిజంగా పిచ్చివాడిలాగే అనిపించాడు ఆ క్షణంలో, ప్రకాష్‌కి

"మాంగల్యం తంతునానేనా, మమ జీవన హేతునా" భజంత్రీలూ, వాయించండీ "పురోహితుడి కేకకి, క్షణం ఆలస్యం కాకుండా 'ఆనంద మానంద మాయెనే' అంటూ బాజావాళ్లు హుషారుగా. వాయిస్తుంటే సిక్‌బాండు వాళ్లు, పందిట్లో పెళ్లవుతున్నదీ, కనువిందవుతున్నాదీ' మహా జోరుగా వాయించేస్తున్నారు. రెండూ కలిసి చెవులు చిల్లులు పడుతూంటే, అక్షింతలు వర్షం కురిసినట్టు, జలజలా రాలుతున్నాయి తమ పని అయిపోయినట్టు, ఇంక ఒక్కక్షణం కూడా వుండలేనట్టు, అప్పుడే జనం తోసుకుంటూ వెళ్లిపోతున్నారు.

"పార్థూ! తలవంచుకుని కళ్లు గట్టిగా మూసుకుని" మంటపంకేసి చూశాడు. పారిజాతం సిగ్గులు దాచుకోవడానికేమోనన్నట్టు. తలవంచుకుని కూర్చుంది. మనోహరన్ ఆమె మెడలో మూడు ముళ్లూ వేశాడు.

**పారిజాతం ఇంటికొచ్చి ఆ వెధవలు వెంటపడి కూసిన కూతలు, తనూ తన ఫ్రెండ్సూ ఇచ్చిన సమాధానాలూ అమ్మకీ నాకూ చెప్పి పగలబడి నవ్వేది. అమ్మ భయపడిపోయి, పారూని కాలేజీకి పంపించొద్దని చెప్పేది.**

పార్థూ సంతోషంతో "ప్రకాష్! మనోహరన్ పుస్తె కట్టేశాడురా... ఇంకేం ఫరవాలేదు... మా పారిజాతం అదృష్టవంతురాలు" అంటూ ఉద్రేకంగా ఏదో చెప్పుకుపోతున్నాడు

ప్రకాష్‌కి పార్థూ ప్రవర్తన చాలా వింతగా అనిపించింది. "పార్థూ ఎందుకిలా ఉద్రేకపడుతున్నాడు?" అనే ప్రశ్న కూడా ఉద్భవించింది "పార్థూ నిన్ను చూస్తూవుంటే, నీలో ఏదో ఆందోళన కనబడుతోందిరా. ఏమిటో చెప్పు!" అన్నాడు పార్థూని లాలిస్తున్నట్టుగా, అతని భుజాలు పట్టుకుని. "చెప్తావుండు ముందు అక్షంతలు వేసొద్దాం రా!" అంటూ, చెయ్యిపట్టుకుని లాక్కుపోయాడు మంటపం దగ్గరికి

ప్రకాష్, పార్థూ చిన్నప్పటి నుంచి క్లాస్‌మేట్స్ బెంచిమేట్స్, ఇద్దరూ అనుకోకుండా ఇంజనీర్లే అయ్యారు అయితే ఉద్యోగాలు వాళ్లని విడదీశాయి ప్రకాష్‌కి హెచ్.ఎ.ఎల్, బెంగుళూరులో ఉద్యోగం వస్తే, పార్థూకి బి.హెచ్.ఇ.ఎల్, హైదరాబాదులో ఉద్యోగం వొచ్చింది. దాంతో విధిలేక వారు విడిపోయారు కొత్తల్లో వారానికో ఉత్తరం చొప్పున రాసుకునే వారు. రాను రాను నెలకో ఉత్తరం ఇప్పుడు ఆర్నెల్లకో, ఏడాదికో ఉత్తరాలు రాసుకుంటున్నారు అయినా ఆ ఉత్తరాల్లో ఏడాదికి సరిపోయే విశేషాలు వుంటాయి అయితే, ఈమధ్యన ప్రకాష్ కంపెనీ తరఫున జర్మనీలో ఒక సంవత్సరం ట్రైనింగ్‌కి వెళ్లడంవలన, పార్థూ విశేషాలేమీ తెలీలేదు తను ఇండియాకి తిరిగొచ్చిన వారానికే, ఈ శుభలేక వొచ్చింది పారిజాతం తననీ పార్థూలాగే చూసేది 'ప్రకాష్ అన్నయ్యా' 'ప్రకాష్ అన్నయ్యా' అంటూ! ఒక్కక్షణం ఒదలిపెట్టేది కాదు అందుకే, అలసటగావున్నా, పెళ్లికి ప్రయాణమయ్యాడు ప్రకాష్. పార్థూ ప్రవర్తన అంతా అయోమయంగా అనిపించింది ప్రకాష్‌కి

అక్షంతలు వేసి ఆశీర్వదించొచ్చారు ప్రకాష్, పార్థూలు! అంతలో భోజనాల హడావుడి! స్నేహితులిద్దరికీ, మాట్లాడుకోవటానికి టైము దొరకలేదు.

భోజనాలయ్యాక, అందరూ తలో చోటా గుంపులు గుంపులుగా కూర్చొని, పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు భోంచేసి వెళ్ళిపోగా మిగిలిన వాళ్లు ప్రకాష్. పార్థూలు కూడా ఒకచోట స్థలంచూసుకుని మూలగా కూర్చున్నారు ఎదురుగుండా మరో రెండు కుర్చీలమీద కాళ్ళుచాపుకుని విశ్రాంతి తీసుకుంటూ.

"ఇప్పుడు చెప్పురా, నీ మనసులోని బాధేమిటో. యిందాకటినుంచీ తెగయిదై పోతున్నావు. భరించలేకపోతున్నాను" అన్నాడు ప్రకాష్ ఒక్క పొడి తీసి నోట్లో వేసుకుంటూ.

పార్థూ మొహం సీరియస్‌గా మారిపోయింది. మెల్లగా చెప్పడం మొదలెట్టాడు.

"ఒరేయ్! నీకు పారూ తెలుసుగా చిలిపితనం, చలాకీతనం, మంచితనం కలిపి రంగరించుకున్నట్టు ఎలా చురుకుగా వుండేది పారులో పెద్ద అందం లేకపోయినా ఆకర్షణవుందికదూ!" ప్రకాష్ కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు పార్థూ.

ప్రకాష్‌కి పార్థూ ని చూస్తే ఒళ్ళు మండుకొచ్చింది.

"ఏరా పారూని నాకు కొత్తగా పరిచయం చేస్తున్నావా నేనెప్పుడూ చూడనట్టు! ఒరేయ్! పారిజాతం నాకూ చెల్లెలేరా! పారూని చూసి నేనెంతో గర్వపడతానో తెలుసా?" అన్నాడు చిరుకోపం ప్రదర్శిస్తూ

"ప్రకాష్! నేనందుకు చెప్పడంలేదు నాకు తెలుసు నీకు పారూ స్వంత చెల్లెలులాంటిదని! ఎందుకు చెప్తున్నానంటే, ఏ విషయాలు చూసి మనం గర్వపడ్డామో, అవే ఆమెకిశాపాలయ్యాయి"

"పార్థూ ఏమిటి నువ్వంటున్నది?" కంగారుగా అడిగాడు ప్రకాష్.

"పారూకి గలగలా మాట్లాడడం, కిలకిలా నవ్వడం, ధైర్యంగా ఉన్నది వున్నట్టు అనడం ఇవన్నీ ఉగ్గుపాలతోవచ్చిన విద్యలు. కల్మషంలేని కపటంతెలియని అమాయకురాలు కూడా పారూ కాలు బయటపెడితే చాలు కాలేజీకి వెళ్ళేప్పుడూ

వచ్చేప్పుడూకూడా, ఈ పనిపాటాలేని రోడ్డుసైడు రోమియోలు, వెంటపడి, బాడీగార్డుల్లా వెంటవచ్చేవారట! సాధారణంగా పారూ ఎప్పుడూ ఒంటరిగా వెళ్ళేదికాదు ఎక్కడికీ కాలేజీకి కూడా. దాని ఫ్రెండ్సొకరిద్దరు. మన యింటికేవచ్చి. అందరూ కలిసి వెళ్ళేవారు."

"ఊఁ... అసలు సంగతి తొందరగా చెప్పురా ఇదంతా మామూలేగా! ఈ రోజున యాభై ఏళ్ళ ఓడ ఒంటరిగా వెడుతూంటే, పదిహేనేళ్ళ కుర్రాడు వెంటపడి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతాడు, అదుమన సినిమాల ప్రభావమో. స్వాతంత్ర్యంయొక్క లక్షణమో అర్థంకాదుకానీ, ఎంత చదువుకున్నదైనా, ఎంత తెలివైనదైనా, ఆడది ధైర్యంగా ఏ భయమూ లేకుండా తిరగలేకపోతోంది ఊ.... చెప్పు అసలేం జరిగిందో..." సహ భరించలేనట్లుగా మొహంపెట్టాడు ప్రకాష్.

పార్థూ కళ్ళలో నీళ్ళు తిరిగాయి జేబు రుమాలుతో కళ్ళు తుడుచుకున్నాడు

పారిజాతం ఇంటికొచ్చి ఆ వెధవలు వెంటపడి కూసిన కూతలు, తనూ తన ఫ్రెండ్సూ ఇచ్చిన సమాధానాలూ. అమ్మకి నాకూ చెప్పి పగలబడి నవ్వేది. అమ్మ భయపడిపోయి, పారూని కాలేజీకి పంపించొద్దని చెప్పేది నాతో.

అమ్మ మాటలకి, నేనూ, పారూ నవ్వుకునేవాళ్ళంగా.

ఒరేయ్ ప్రకాష్! నిజంగా పారూని కాలేజీకి పంపించకుండావుంటే బాగుండేదిరా..." మాట్లాడలేక గొంతు పూడుకుపోయినట్టయితే దుఃఖంతో, నోటికి జేబురుమాలును పెట్టుకుని వెక్కి వెక్కి ఏడ్చాడు పార్థూ.

"ఒరేయ్ పార్థూ! ఊరుకోరా! నీ బాధ చూడ్లేకపోతున్నాను పారూ, వాళ్ళల్లో ఎవరినైనా ప్రేమించి. పెళ్ళి చేసుకుంటాననిందా? ఎందుకంటే ఈ రోజుల్లో మనవాళ్ళకి సినిమాలే కొలబద్దలై పోయాయి ఇలాగే రోడ్లమీద ఏడిపించడం, గేలి చేయడంతో మొదలయి ఆ తరువాత వాళ్ళు అమాంతంగా ప్రేమించేసుకోవడం జరుగుతోంది. పాపం! మన పిల్లలు అవన్నీ నిజాలని, జీవితంలోకూడా అలాజరుగుతుందనీ ఆశపడి, కష్టాలపాలవుతారు" పార్థూని మాట్లాడించాలనీ, ఊరడించాలనీ ప్రకాష్ చాలా తమాషాగా సినిమాల గురించీ మాట్లాడుతూవచ్చాడు.

అయినా పార్థూ ధోరణి మారకపోవడంచూసి "ఒరేయ్! త్వరగా చెప్పురా ఏం జరిగిందో? ఇంక నేను భరించలేకపోతున్నాను" అన్నాను

"చెప్తారా! నీతో చెప్పుకుంటేనేగానీ, నా ఆవేదన చల్లారదు, విను! ఒక రోజు పారూ సిన



ఫ్రెండింటికి వెళ్ళి వస్తోంది కొంచెం పొద్దుపోయి కనుచీకటి పడుతోంది ఆ రోడ్డుమీద పెద్ద జనసమర్దంలేదు ఆ సమయంలో ఎవడో, రోజూ వెంటపడి తిరిగే బాడీగార్డు వెధవై వుంటాడు వెనకనుంచొచ్చి పులిలా పట్టేసి, నోరు నొక్కి పక్కకి లాక్కుపోయాట్ట! ఆ మైదానంలో ఎండుడుగుడుగా తవ్వి వదిలిపెట్టిన ఎత్తుపల్లాల మధ్య పడేసి... రేప్ చేశాడురా..." బావురుమన్నాడు పార్థూ ఇంక చెప్పలేక...

ప్రకాష్‌కి గుండె బద్దలైపోతున్నట్టనిపించింది, తలమీద పెద్ద పిడుగుపడ్డట్టయింది

తనేం వింటున్నాడో తనకర్థం కానట్టనిపించి "వాట్ ?" అన్నాడు అయోమయంగా

"అవునురా ! వింటూంటే మతిపోతోంది కదూ? చిరిగిన గుడ్డలతో, చింపిరిజుట్టుతో కన్నీరు చెంపల మీదుగా ప్రవహిస్తూవుంటే, పారూని కళ్ళారా చూసిన నేను, ఎలా బ్రతికున్నానో ఆశ్చర్యంగా వుంది "

"పారిజాతం నయం, ఏ అఘాయిత్యమూ చేసుకోకుండా ఇంటికొచ్చింది" కంట తడి కనిపించకుండా తుడుచుకుంటూ అన్నాడు ప్రకాష్'

"అవును. ఇంటికెందుకొచ్చానో తెలుసా ? నాకు అన్యాయం జరిగిందని చెప్పడానికి ! అన్నయ్యా ! పోలీసులకు చెప్పి మరే పిల్లకీ ఈ రకమైన అఘాయిత్యం జరగకుండా వుండేందుకే ! నేను చచ్చిపోతే, ఈ లోకం, నువ్వు, చివరికి అమ్మకూడా నన్ను అపార్థం చేసుకుంటారన్నయ్యా ! అందుకే వచ్చాను" అంటూ భోరు భోరున ఏడుస్తూన్న పారూని ఎలా ఓదార్చాలో, ఆ నిముషంలో నేనేం చెయ్యాలో, అర్థంకాక. విలవిల్లాడిపోయానురా. ఆ సమయంలో నువ్వు ఇండియాలో వుండుంటే, నా బాధని సగం నీతో పంచుకునుండేవాణ్ణి"

"ఐ...కెన్...అండర్ స్టాండ్..."... అంటూ ప్రకాష్ ఆప్యాయంగా పార్థు చేతిని తట్టాడు ఓదార్పుగా. ఇద్దరి మనసుల్లోనూ, మంటలు రేగినట్టు, ఆవేదన పొగలు కక్కుతోంది.

"ఊం...తర్వాత ?" అడిగాడు ప్రకాష్.

పార్థూ మొహంలో దుఃఖం పోయి, బాధ. ఒక రకమైన కోపం చోటు చేసుకున్నాయి.

"పోలీసు రిపోర్టిచ్చాను దాంతో రచ్చకెక్కడమే కానీ ఫలితం లేకపోయింది ఇరుగూ పొరుగూ దీన్నో అంటరానిదానిలా చూశారు. 'చెడిపోయిన పిల్ల' అని అందరూ ప్రచారం చేశారుగా పోలీసులు వాణ్ణి పట్టుకుంటే. వాడెవడైనా సరే, చివరికివాణ్ణే పెళ్ళి చేసుకుంటానందిరా పిచ్చిపిల్ల ! ఇరుగు పొరుగువారి మాటలు వినలేక, వచ్చిన ప్రతి సంబంధం, ఎత్తిపోతూ వుంటే, పిచ్చిదైపోయిందిరా, పారిజాతం ! అప్పటికిగాని జనానికి వాళ్ళకి దీనిపైన కక్ష చల్లారలేదు 'అయ్యో పాపం పిచ్చిదైపోయింది' అని సానుభూతి చూపిస్తూ, చేసిన ప్రచారం. బంధువు లనుకున్న వాళ్ళూ, చుట్టుపక్కల వాళ్ళూ, ఇంతా అంతా కాదురా ! పారిజాతం సైక్రియాటిస్టు చెలువరాజ్ నర్సింగ్ హోంలో దాదాపు ఒకనెల రోజులుండి ఇంటికి తీసుకురాగానే, మళ్ళీ అవేమాటలు మామూలుగావున్న పారు మళ్ళీ పిచ్చిదానిలా అయిపోయేది అలా ఇంటికి నర్సింగ్ హోంకీ తిరిగేవాళ్ళంరా ఒక్క నాతోనూ. అమ్మతోనూ, డాక్టరుతోనూ తప్ప ఇంకెవ్వరితోటీ సరిగా మాట్లాడేదికాదు పారిజాతం !

"మనుషులంటే ఆమెకు పట్టుకున్న అసహ్యమే దీనికి కారణం" అన్నాడు డాక్టరు, 'తనని నిజంగా అభిమానించే వారితో తప్ప తను మాట్లాడలేకపోతోంది, అందుకే మీ ఇద్దరి తోటే మాట్లాడుతోంది మామూలుగా' అన్నాడు ప్రకాష్ మూగవాడిలా వింటున్నాడు పార్థూ చెప్పేదంతా.

"అటువంటి సమయంలో దేవుడిలా, కనిపించాడు మనోహరన్ మన ఊరు కాదు, మన భాష కాదు మనోహరన్ మెడికల్ రిప్రెజెంటేటివ్‌గా, డాక్టర్ చెలువరాజ్ దగ్గరికొచ్చేవాడు. అక్కడ పేషంటుంగా పారిజాతాన్ని చూశాడు. ఆమె కథంతా తెలుసుకున్న మనోహరన్ పారిజాతంతో, ఆప్యాయంగా మాట్లాడడం మొదలెట్టాడు. క్రమేణా, పారిజాతం అతనితో మాట్లాడడం మొదలెట్టింది అతని స్నేహంలో పారిజాతం, మామూలు మనిషవడం, డాక్టరు కూడా గమనించాడు. మనోహరన్ పారిజాతాన్ని పెళ్ళి చేసుకుంటానని చెప్పినప్పుడు, ఒరేయ్ నాకు అతనొక దేవుడిలా కనిపించాడురా"

నిజమేరా ? స్వార్థం నిండిపోయిన ఈ లోకంలో ఇంత త్యాగానికి ఒడిగట్టే మనుషులుండడం ఆశ్చర్యమే"

"అదే అన్నాను మనోహరన్‌తో కన్నీళ్ళతో కాళ్ళు కడిగినా అతని ఋణం తీర్చుకోలేనని. అయితే. అతను కేవలం జాలితో పారిజాతాన్ని పెళ్ళి చేసుకోవడం నాకిష్టం లేదన్నాను దానికతడు ఏమన్నాడో తెలుసా ?" చెప్పమన్నట్టు చూశాడు ప్రకాష్ పార్థూకేసి నిశ్చేష్టుడై అతడు చెబుతూన్నది వింటూ "పారిజాతం మీద నాకున్నది జాలికాదు, ప్రేమ! ఆమె సంగతి డాక్టరు గారు చెప్పకముందే, నర్సింగ్ హోంలో ఆమెను చూసినప్పుడు, ఆమెవైపు ఆకర్షితుడనయ్యాను. ఆమె కథ విన్నాక ఆమెకు మరింత దగ్గరవ్వాలనిపించింది. ఆమెతో మాట్లాడుతూన్నప్పుడు ఆమె లోని మంచితనం, నన్ను ముగ్ధుణ్ని చేసింది పైగా ఏ తప్పూ చెయ్యని ఆమెకి లోకం వేసిన శిక్ష నన్ను కరిగించింది. ఎవడో చేసిన దుర్మార్గానికి ఈ అమాయకురాలు బలైపోవడం అన్యాయమనిపించింది అందుకు ఆమెపై ఏర్పడ్డ అభిమానం, ప్రేమా మరింత దృఢపడింది నన్ను నమ్మండి పారిజాతాన్ని నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను" అన్నాడు

"ప్రకాష్ అతని మాటలలోని సిన్సియారిటీ నన్ను ఆశ్చర్యంలో ముంచింది పారిజాతాన్ని అతడి చేతుల్లో పెట్టడం. నా కర్తవ్యం అనిపించింది. సరేనన్నానురా. అదీ సంగతి' ఇప్పుడు చెప్పు నా తాపత్రయానికీ, ఆందోళనకీ, ఆవేదనకీ అర్థం వుందంటావా ?"

ప్రకాష్ మౌనంగా కళ్ళు తుడుచుకున్నాడు.

పచ్చటి మధుపర్కాలతో, చెట్టాపట్టాలేసుకుని మాట్లాడుకుంటూ, నవ్వులలో తేలిపోతూన్న పారిజాతం, మనోహరన్‌లు, దూరం నుంచి వస్తూ ఒకరికోసం ఒకరు పుట్టిన దేవతల్లా కనిపించారు ప్రకాష్‌కి! మనస్ఫూర్తిగా, ఈ పెళ్ళి నూరేళ్ళ పంట కావాలని, ఆశీర్వదించాడు. రెండు చేతులూ పైకెత్తి దీవిస్తూ! బహుశః దేవతలూ సంతోషించారేమో, ఆనందబాష్పాల్లా ఆకాశం వానచినుకులు రాల్చింది, అప్పుడే అరవిరిసిన పారిజాతాలు అందంగా నేలమీద రాలినట్టుగా! ✱

